
అద్దంకి: స్వాతంత్ర్య వీరుల వేషధారణలో విద్యార్థులు


పర్చూరు: పార్టీ కార్యాలయంలో మొక్కలు అందిస్తున్న ఆమంచి


వేటపాలెంలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న వెంకటేష్


చీరాల ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సీఐ

జయహో.. భారత్

- ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవం
- రెపరెపలాడిన త్రివర్ణ పతాకం
- జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిథులు, అధికారులు
- సందడి చేసిన చిన్నారులు, యువత


అద్దంకిలో జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


స్టేషన్ ఆవరణలో వందన సమర్పణ చేస్తున్న మేదరమెట్ల పోలీసులు

చీరాల అర్బన్/వేటపాలెం: ఆగస్టు 15 తేదీ యావత్ భారతం దేశభక్తిలో మునిగితేలింది. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను గుర్తుకు చేసుకుంది. మంగళవారం 77వ స్వాతంత్ర్య దిన వేడుకలను వయోభేదం లేకుండా.. ఇంటి దగ్గర, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి చాటుకున్నారు. ఎందరో మహనీయుల ప్రాణా త్యాగాలు, పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగాలను ఎన్నటికి మరువలేమని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్‌ఆర్‌పీఎం హైస్కూల్ వద్ద గల చీరాల ఆర్డీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ఎగురవేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సరోజిని, తహశీల్దార్ జి.ప్రభాకర్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, డీఎస్పీ ప్రసాదరావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలానే మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావులు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలానే చీరాల ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సీహెచ్ మల్లికార్జునరావు జెండాను ఎగురవేశారు.

■ వేటపాలెం మండల పరిషత్ కార్యాలయాల ప్రాంగణలో ఏర్పాటు చేసిన జాయతీ పతాకాన్ని చిన్నారుల చేత ఆవిష్కరింపజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే నేతాజీ, సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ అశోక్‌వర్ధన్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై జీ సురేష్, సెయింట్ ఆన్స్ గ్రూపు విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు పాల్గొన్నారు. బండ్లబాపయ్య హిందూ డిగ్రీ, జూనియర్ కాలేజీల్లో కళాశాల విశ్రాంత కల్నల్ బండ్ల అంకయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు


చీరాలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన న్యాయమూర్తులు


ఇంకొల్లులో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ బ్రహ్మయ్య


మార్టూరులో జెండా ఆవిష్కరిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్

భారతీయ సంస్కృతిని అలవరచుకోవాలి..

చినగంజాం/కారంచేడు/యద్దనపూడి/మార్టూరు: ప్రతి భారతీయుడు భారతీయ సంస్కృతిని అలవరచుకోవాలని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరించి అందిరికీ స్వీట్లు పంచి పెట్టారు. ఆవరణలో మొక్కలను నాటారు. వాయిస్ ఆఫ్ పర్చూరు వారి అధ్వర్యంలో ఉచితంగా మొక్కల పంపిణీ చేస్తున్న వివోసి సంస్థ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు లంకా భరత్, తులసి శ్రీనివాసరావు, తులసి శివనాగేశ్వరరావు, కొప్పుల విజయ్, నాయకులు కఠారి అప్పారావు, కొట హరిప్రసాద్, తోకల కృష్ణ మోహన్, ముప్పాళ్ల రాఘవయ్య, గాదె సురేష్, ఆకుల హేమంత్, ఒగ్గిశెట్టి ప్రసాద్, శివ,అంబటి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

■ కారంచేడు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐనంపూడి వనజ, జెడ్పీటీసీ సభ్యురాలు యార్లగడ్డ రజనీశ్రీనివాసరావులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, కార్యనిర్వహణాధికారి లక్ష్మీనారాయణ, ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఎస్ వెంకటరత్నం, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ శ్రీనివాసరావు, పీహెచ్‌సీలో డాక్టర్ జెస్సీరాణి, స్వర్ణ పీహెచ్‌సీలో డాక్టర్ షాలినీ, ఏఓ సుధీర్‌బాబు పాల్గొన్నారు.


చీరాల మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే కరణం

■ యద్దనపూడి తహశీల్దారు కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో కృష్ణకుమారి, ఎమ్మార్సీలో ఎంఈఓ–2 సీహెచ్ గోపి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అనూక్, పీహెచ్‌సీలో వైద్యాధికారి సుభాషిణి జెండా వందనం చేశారు. జాగర్లమూడిలో ఏఎస్ హైస్కూల్‌లో 10, 9,8 తరగతుల విద్యార్థులకు మొదటి, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు సారెకొప్పు హెన్సీ శ్యాంసన్ నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, హెచ్‌ఎం బెల్లం శ్రీనివాసరావు, కరస్పాండెంట్ కొల్లా విజయ్‌కుమార్, పీఈటీ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

■ చినగంజాం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీ పార్వతి, ఎంపీడీవో కార్యాలయంలో కే స్వరూపరాణి, కొత్తపాలెం పంచాయతీ కార్యాలయం, జెడ్పీ హైస్కూల్‌లో జెడ్పీటీసీ ఆసోది బాగ్యలక్ష్మి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డిలు జాతీయ జెండా ఆవిష్కరించారు. మూలగాని వారిపాలెం ఎంపీపీ పాఠశాలలో 4వ తరగతి విద్యార్థిని గునివిని హరిణి భరతమాత వేషధారణతో ఆకట్టుకుంది.

■ ఇంకొల్లు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ కార్యాలయంలో, రోటరీ గంగ భవనం వద్ద రోటరీ అధ్యక్షుడు కరి కమలేశ్వరరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సంఘ గౌరవాధ్యక్షుడు వెంకట సుబ్బారావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఇంకొల్లు గ్రామ పంచాయతలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వలంటీర్లకు సర్పంచ్ యేజర్ల ప్రసన్న బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీడీఓ మోహన్‌బాబు, కార్యదర్శి శశి దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇంకొల్లు ఎస్‌ఆర్ అండ్ వీఎస్‌ఆర్ హైస్కూల్‌లో కమిటీ అధ్యక్షుడు కోటపాటి మల్లిఖార్జునరావు జాతీయ జెండాను ఎగుర వేశారు. కొల్లూరి శ్రీదేవి, కన్నెగంటి మురళీకృష్ణ దంపతులు ఇంటర్ చదివే పేద విద్యార్థినులకు అందిస్తున్న రూ.20 వేలు నగదును వీ పూజ్యశ్రీ, రాజేశ్వరి, మాధురి, పావనిలకు అందించారు. వీరితో పాటు నాయుడు శ్రీనివాసరావు, వేణుగోపాలరావులు ప్రతిభ గల పేద విద్యార్థులకు రూ .2500, రూ .1500,రూ. 1000 ప్రతిభ కనబరచిన 10వ తరగతి విద్యార్థులకు అందజేశారు.


చినగంజాం: భరతమాత వేషధారణలో విద్యార్థిని

■ పర్చూరు కోర్టు భవనం నందు సీనియర్ సివిల్ జడ్జి సుభాషిణి, జూనియర్ సివిల్ జడ్జి పీ శాంతితో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సంధ్యశ్రీ,పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రసాద్, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ మేకా ఆనందకుమారి జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఘట్టాల గురించి ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ విద్యార్థులకు వివరించారు. ఎంఈఓ వెంకట రామయ్య,ఏఎస్ఐ కోటేశ్వరరావు, ఆర్ఐ ప్రేమ్‌కుమార్, వీఆర్వోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ మార్టూరులో జెడ్పీ ఉన్నత పాఠశాలలో జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, సర్పంచ్ భూక్యా సునీతాబాయి, ఎంపీపీ భూక్యా శాంతి బాయి,అధికారులు, స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బొబ్బేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదిలో మంచి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు గ్రామ నాయకులు రూ. 29 వేలు పురస్కారంగా అందజేశారు. డేగరమూడి ఎస్సీ ప్రాథమిక పాఠశాల, ద్రోణాదుల పీహెచ్‌సీ మరియు పంచాయతీ కార్యాలయం, మార్టూరు రాయల్ స్కూల్, కోలలపూడి గ్రామంలోను ఘనంగా నిర్వహించారు.

చీరాల రూరల్: స్వాతంత్ర్యం సమరంలో అసువులుబాసిన త్యాగధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని వారి అడుగు జాడల్లో నడవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో మువ్వన్నెల జెండాను సీనియర్ సివిల్ జడ్జి ఎం. సుధ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ నిషాద్ నాజ్, ఏపీపీ పద్మ, ఏజీపీ హరికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొరవ రమేష్ బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. అమరా వీరాంజనేయులు, పోలుదాసు రామకృష్ణ, ఇస్తర్ల సుభాషిణి, బదరి, కృష్ణ, రమేష్, సిహెచ్. ప్రసాద్, దరియా సాహెబ్, డి. తిరుపతిరావు, సభ్యులు పాల్గొన్నారు.


అద్దంకిలో జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఎంపీపీ తదితరులు


సంతమాగులూరులో జెండా వందనం చేస్తున్న ఎస్సై, సిబ్బంది


బల్లికురవలో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా రైతు అధ్యక్షుడు పేరయ్య


కారంచేడు: జెండా ఆవిష్కరణలో ప్రజా ప్రతినిధులు, అధికారులు


పంగులూరు పరిషత్ కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న ఎంపీపీ నాగమ్మ


యద్దనపూడిలో జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ కృష్ణకుమారి

అమర వీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం..

అద్దంకి/అద్దంకి రూరల్/బల్లికురవ/జే.పంగులూరు/మేదరమెట్ల: స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరు వీరుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. స్వాతంత్ర్య దినం సందర్భంగా అద్దంకి మున్సిపాలిటీ కార్యాలయ్యం వద్ద త్రివర్ణపతాకాన్ని ఎగరవేశారు. మెయిన్ బజారులోని డివైడర్‌లో ఒక మొక్క నాటారు. రిటైర్డ్ మిలటరీ ఉద్యోగులు ముగ్గురికి సన్మాన సత్కారాలు, ఉత్తమ సేవలందించిన మున్సిపాలిటీ వర్కర్లు, మరికొందరికి కృష్ణచైతన్య ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్లు దేశు పద్మేశ్, కే అనంతలక్ష్మి, పట్టణ పార్టీ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేశ్, పూనూరి నరేంద్ర, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు వివిధ హోదాల్లో ఉన్నవారు పాల్గొన్నారు. మున్సిపాలిటీ వద్ద భాష్యం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అదే విధంగా స్కేటింగ్ విద్యార్థులు పట్టణంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.

■ మహనీయుల త్యాగాలను ఎప్పటికీ మరకూడదని అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి. బాబూనాయక్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ఆవరణలో దేశనాయకులు చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యం. బుజ్జప్ప, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు యం. చంద్రశేఖరరావు, ఏపీపీ కుసుమలత, ఏజీపీ వై రమేష్‌బాబు, న్యాయవాదులు ఎం సుభాష్‌బాబు, వీరనారాయణ, ఇంటూరి హనుమంతరావు, పీ.ఉదయ భాస్కర్, పి. రమేష్ బాబు, పీఎల్‌ఎన్‌ప్రసాద్, ఐ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక అద్దంకి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్బారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అవిశెన జ్యోతి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, ఎంపీడీవో దేవసేన కుమారి పాల్గొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్సై అనిల్‌కుమార్, సంతమాగులూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శివకుమార్, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో, రోటరీక్లబ్, వాసవీ, వనిత క్లబ్‌లలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

■ మేదరమెట్ల, కొరిశపాడు పోలీసు స్టేషన్ ఆవరణలో ఆయా స్టేషన్‌ల ఎస్ఐలు, సిబ్బందితో కలసి జాతీయ జెండా ఆవిష్కరించారు. జెడ్పీ హెచ్‌ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గత ఏడాది పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన కే.పూజితకు పుట్టా భాస్కరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చందు రూ.25 వేల నగదును, బీ.నవనీత్‌కు కర్నాటి పూర్ణచంద్రరావు రూ.3 వేలు, ఎం.హరికృష్ణకు ఈమని రామయ్య రూ.1,116లు అందజేశారు. అలాగే పాఠశాలలో క్రీడా సామాగ్రి కోసం సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ రూ.2 వేలు పాఠశాల హెచ్‌ఎం అంజయ్యకు అందించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయుడు కే.పోతురాజు విద్యార్థులు పాల్గొన్నారు. రావినూతల భారత్ కాన్వెంట్ లో చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలతో వీక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయవీణ, ప్రిన్సిపాల్ ఆర్.నాగేశ్వరరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

■ పంగులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామాంజినేయులు ఆధ్వర్యంలో ఎంపీపీ తేళ్లనాగమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ పద్మావతి, రేణింగవరం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కేకే తిరుపతిరావు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు రాయిణి ప్రమీళ, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాయిణి వెంకటసుబ్బారావు, జీ సుబ్బారావు, కోఆప్షన్ సభ్యులు ఖాశీ, అధికారులు పాల్గొన్నారు.

■ ఎంతోమంది మహనీయులు స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని వారందరిని స్మరించుకోవాలని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ కన్వీనర్ చింతల పేరయ్య అన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకలను మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె, రవి బాబు, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో 2 కె. రమేష్‌బాబు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వీ. వేమన, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అనిల్ కుమార్, కెజీబీవీలో ప్రిన్సిపల్ కె. సరళకుమారి , పాఠశాలలో హెచ్‌ఎంలు, గ్రామపంచాయితీలు సచివాలయాలు వద్ద సర్పంచ్‌లు, పతాకావిష్కరణతో చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆటల పోటీల్లోని విజేలకు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, కన్వీరస్ పేరయ్య, చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, షీల్డ్‌లు అందజేశారు.

ఉత్తమ సేవలు అందించిన అధికారులకు అవార్డులు

అద్దంకి/జే.పంగులూరు/బల్లికురవ: వివిధ శాఖల్లో పనిచేసే ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులు లభించాయి. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కేంద్రం పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. వారిలో విద్యుత్‌శాఖ ఈఈ మస్తాన్‌రావు, ఉత్తమ ఏఎస్‌వోగా అమర్‌నాథ్, ఉత్తమ ఏవో కొర్రపాటి వెంకట కృష్ణ దేవాదాయ శాఖ ఈవో కోటిరెడ్డి, అవార్డులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. బల్లికురవ తహసీల్దార్ కార్యాలయంలో ఎఎస్‌వో గా పనిచేస్తున్న ఆర్ అమర్‌నాథ్, జే.పంగులూరు మండలం కోటపాడు వీఆర్‌ఓగా విధులు నిర్వర్తిస్తున్న ఇస్తర్ల బుల్లయ్యకు, రామకూరు సచివాలయ సర్వేయర్ వీరాంజనేయులు పురస్కారం అందుకున్నారు.


మంత్రి చేతుల అవార్డు అందుకుంటున్న చీరాల తహశీల్దార్ ప్రభాకరరావు


ప్రశంస పత్రం అందుకున్న బల్లికురవ ఏఎస్‌వో అమర్‌నాథ్


పురస్కారం అందుకుంటున్న కోటపాడు వీఆర్‌ఓ బుల్లయ్య


కారంచేడు తహశీల్దార్ వెంకటరత్నానికి ప్రశంస పత్రం అందిస్తున్న మంత్రి

ఉత్తమ తహశీల్దార్‌గా జీవిగుంట

చీరాల టౌన్: జగనన్న సురక్ష పథకంలో అతధిక సేవలను ప్రజలకు అందించి చీరాల మండలాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపి విశేష ప్రతిభచూపిన తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావుకు ఉత్తమ తహశీల్దార్ అవార్డు జిల్లా కేంద్రంలో అందుకున్నారు. చీరాల ఎంపీడీవో నేతాజీ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, పలువురు సచివాలయాల ఉద్యోగులు, వైఎస్సార్ కేపీ కార్యాలయం సీసీ సుబ్బారావు, ప్రొటెక్ట్ సంస్థ ఎన్జీవో చంద్రారెడ్డి, బీసీవెల్ఫేర్ ఆఫీసు ఉద్యోగి డి.వెంకటేశ్వర్లు అవార్డులు అందుకున్నారు.

కారంచేడు: ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు కారంచేడు తహశీల్దార్ ఎస్ వెంకటరత్నంకు పురస్కారం లభించింది. మండలంలో నిర్వహించిన జగనన్న భూహక్కు–భూసంరక్షణ పథకంలో భాగంగ డ్రోన్‌లతో నిర్వహించిన సర్వేలు పటిష్ఠంగా నిర్వహించడంతో సర్వేయర్ సత్యన్నారాయణ అవార్డులు అందుకున్నారు.

చీరాల అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చీరాల ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులలో ఉత్తమ సేవలందించిన వారికి డిపో మేనేజర్ పి.శ్యామల ప్రతిభా పురస్కారాలను అందించారు. డిపోలో పనిచేస్తున్న సిబ్బంది బాపట్ల జిల్లా ప్రజారవాణాధికారి వై.విజయ కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. వారిలో ఆర్.కళ్యాణి (ఎంఎఫ్), వై.బ్రహ్మం (సి.బి), ఎస్‌కె వలి (మెకానిక్), ఎస్‌కె సలీం (సిస్టం సూపర్‌వైజర్), డిఎస్ రావు (కండక్టర్), సిహెచ్.వెంకటేశ్వరరావు (డ్రైవర్), బి.రాఘవయ్య (డ్రైవర్), కె.ఇస్సాక (ఆర్‌హెచ్‌సి)లు ఉన్నారు.


అవార్డు అందుకుంటున్న ఈఈ మస్తాన్‌రావు


ప్రసంస పత్రం అందుకుంటున్న సర్వేయర్ సత్యన్నారాయణ


ప్రశంస పత్రం అందుకుంటున్న అద్దంకి ఏఎస్‌వో అమర్‌నాథ్


అవారు అందుకుంటున్న అద్దంకి ఈవో కోటిరెడ్డి


ప్రశంస పత్రం అందుకుంటున్న అద్దంకి ఏవో వెంకటకృష్ణ